**ANDHRA PRADESH STATE HAJ COMMITTEE**
3rd Floor, # 39-3-2, R K Plaza, Mosque Street, Labbipet, ViJayawada, AP

No. /PRO/APSHC/2019 14-11-2019

<u>పత్రికా ప్రకటన</u>

# <u>2020 హజ్ యాత్రకుకు వెళ్ళాలనుకుంటున్నారా?</u>

## దరఖాస్తు గడువు డిశంబర్ 5తో ముగుస్తుంది
## - డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా

2020 హజ్‌యాత్రకు ఈ రోజు వరకు రాష్ట్రం నుంచి 1,846 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. కృష్ణాజిల్లా నుంచి 149 మంది దరఖాస్తు చేశారు. వారిలో పురుషులు 76, మహిళలు 73, రెండేళ్ళలోపు చిన్నారి ఒకరు వున్నారు. ఆన్ లైన్‌లో దరఖాస్తు నింపడానికి డిశంబర్ 5వ తేదీతో గడువు ముగియనుంది. కాబట్టి వెంటనే హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా మరోసారి పిలుపునిచ్చారు. ఆర్థికస్థోమత ఉంటే హజ్ యాత్ర చేయడం తప్పని సరి ఈ విషయం మతపెద్దలు శుక్రవారంనాడు స్థానిక మసీదుల్లో చెప్పాలని, కొంత మంది కేవలం ఉమ్రా యాత్రతో సరిపెట్టుకుంటున్నారని, హజ్ యాత్ర ఆవశ్యకత గురించి ప్రసంగించాలని డిప్యూటీ సి.ఎం. విజ్ఞప్తి చేశారు.

ముస్లింలలో వున్న పేదరికం కారణంగానే మన రాష్ట్రం నుంచి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రావడం లేదని డిప్యూటీ సి.ఎం. అభిప్రాయపడ్డారు. సంవత్సర ఆదాయం మూడు లక్షల కంటే తక్కువగా వున్నవారికి 60 వేల రూపాయలు, మూడు లక్షల కంటే ఎక్కువ ఉన్నవారికి 30 వేల రూపాయలు ఆర్థికసహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సి.ఎం. తెలిపారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచే హజ్ యాత్రకు వెళ్ళే అవకాశం ఈ ఏడాది నుంచి వచ్చిందని ఆయన తెలిపారు. విజయవాడనుంచి వెళ్ళే యాత్రికులకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడానికి హజ్ కమిటీ సిద్ధంగా వుంది. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని వినియోగించుకొని హజ్ యాత్రకు సిద్ధం కావాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా విజ్ఞప్తి చేశారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
ఏపి స్టేట్ హజ్ కమిటీ

పి.ఆర్.వో. 8309321959